RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600


ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 147 మంగళవారం, మార్చి 25 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

### కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి24:** పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేర కు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి24:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్ర ముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వా నిం చారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

## స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,మార్చి24:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్ని కల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నా మినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడు వు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**హైదరాబాద్,మార్చి24:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశ్ఖాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగి యనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

**హైదరాబాద్,మార్చి24 :** సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19 మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జం గిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు.

# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

### లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు




**న్యూఢిల్లీ,మార్చి 24:** భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమ వారం ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహు ల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశన మౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు.

# కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

## మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్,మార్చి 24:** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాం కణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభు త్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

## సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి24:** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి.

# కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

## మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ

### సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక



**న్యూఢిల్లీ,మార్చి 24:** కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరా భవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధా నంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

### నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు

- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి24:** ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు.

# పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

## పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్



**హైదరాబాద్,మార్చి24:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిం టెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్ మెంటల్ అధికారి రామ్మో హన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యా ర్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నా రు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమా చారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు.

## ఎన్ ఐ టీ వరంగల్ ని సందర్శించిన జాతీయ ఎస్ టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా:**ది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ని పర్యటించిన అనంతరం డైరెక్టర్ మరియు వివిధ విభాగాల అధికారులతో, మరియు ఎస్ టీ అసోసియేషన్, టీచింగ్ స్టాఫ్, స్టూడెంట్స్, తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పేద మరియు గిరిజన విద్యార్థులకు విద్యను అందించడం. టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బందితో వారి సమస్యలపై చర్చించారు.భోజనశాల, మరియు వసతి గృహాలు, లైబ్రరీ సందర్శించారు.విద్యార్థుల యొక్క సమస్యల మరియు అంశాలపై చర్చించారు.

## మార్కెట్ చైర్మన్ కు ఘన సన్మానం



**మన ప్రజాప్రతినిది తేదీ 24 3 2025:** సోమవారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన బీసీ ఫెడరేషన్ కులాల సమితి ముద్దుబిడ్డ ఎల్సోజు చామంతి నరేష్ ను తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ కులాల సమి తి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్సోజు నవీన్ కుమార్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కులాలలో అత్యంత వెనుకబడిన కులాలను ప్రత్యేకంగా గుర్తించి పదవులను ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని వారు అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయాయి అనడానికి నిదర్శనం ఈఎన్నికని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా బీసీలను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వం వెంటనే బీసీలకు రాజకీయలలో కూడా ఏబిసిడి వర్గీకరణను వర్తింపజేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, డైరెక్టర్లు రాపాక సోమేష్, ఖాదరబోయిన ఉప్పలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్,ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఎల్సోజు ఉప్పలయ్య,ఆనంతుల శ్రీనివాసు, దొంతరబోయిన యాదగిరి,కటకం ఉపేందర్, కంబాల రాములు, కొత్తగట్టు యాకయ్య,కాలిరామ్,తదితరులు పాల్గొన్నారు

## రెండో రోజు కొనసాగిన ఆశాల అరెస్టులు







**వేంసూరు,మార్చి24, మన ప్రజాప్రతినిధి న్యూస్:-** వేంసూరు మండలంలో ఆశావర్కర్స్ అరెస్టులు ఆది వారంతో ఆగలేదు. అరెస్టుల పర్వం సోమవారం కొనసాగింది.ఉదయం వేకువ జామునే వేంసూరు పోలీసులు ఆశా వర్కర్స్ గృహాల వద్దకు వెళ్లి అరెస్టులు చేసి స్థానిక ఠాణాకు తరలించారు. సోమవారం హైదారాబాద్ లో సీఐటీయూ ఆద్వర్యంలో కోటి సెంటర్‌లో గల రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖా కమిషనరేట్ ముట్టడి జరగనున్న నేపథ్యంలో వెళ్లకుండా ఆశాలను అరెస్టులు చేసినట్లు పోలీసులు తెలిపారు.అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ అన్నారు.అరెస్టయిన వారిలో మేరి,తిరుపతమ్మ,లక్ష్మీకాంతమ్మలు వున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి అగ్నిగుండాల మహోత్సవం







**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక చేర్యాల, సిద్దిపేట జిల్లా :** కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల భాగంగా చివరి వారం అగ్ని గుండాల మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది శివసత్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయినది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి తమ భక్తిని చాటుకున్నారు ఈరోజు తెల్లవారుజామున అగ్నిగుండాలను ఆలయ పూజారులు అధికారులు ఏర్పాట్లు చేశారు ఈ అగ్నిగుండాలను శివనామ స్మరణతో దాటుతూ భక్తులు తమ భక్తిని చాటుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు పోలీస్ సిబ్బంది అన్ని ఏర్పాట్లను చేశారు

# జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం పై ఉక్కుపాదం మోపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా:**జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం పై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం మాదక ద్రవ్యాల జిల్లా నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం పై అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలనీ, గంజాయి, డ్రగ్స్ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హై వే ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాల పై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 350 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థుల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని, ప్రముఖ రోడ్ల కూడళ్ల టోల్ ఫ్రీ నంబర్ 1908 ప్రదర్శించాలన్నారు.పోలీస్, విద్య,మెడికల్,అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.డిసిపి ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి,డ్రగ్స్, అక్రమమద్యం,నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు.స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 23 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎం హెచ్ ఓ. సాంబశివ రావు, జిల్లా సంక్షేమ అధికారి రాజామణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఎస్ పి సైదులు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీలు కిరణ్ కుమార్, రవీందర్, రవాణా, పోలీస్, డ్రగ్స్, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో మందులు వాడటం ద్వారా నివారించవచ్చు

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**మన ప్రజా ప్రతినిధి/ ఉమ్మడి వరంగల్ జిల్లా:**క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్య చికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించ వచ్చునని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మార్చి,24 ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం ను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు వినియోగించడం తో పాటు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి కాదని కలెక్టర్ తెలిపారు. (అవును మనం టీబి ని అంతం చేయగలం) భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం, లోపాలను గుర్తించి సరిదిద్దడం మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీ బి రహిత తెలంగాణ , భారతదేశం కోసం కృషి చేయడం జరుగుతున్నది. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్ గా హనుమకొండ ముల్కనూరు, పరకాల లో పని చేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ మరియు ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పని చేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్ ట్రూ నాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీ బి వ్యాధి గ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకు నేనెందుకు నెలకు వెయ్యి రూపాయల నగదు, చికిత్స కాలంలో అతని ఖాతా లోకి జమ చేయబడుతున్నది అలాగే ఖరీద్కైన మందులు పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతున్నది. 2022లో టీబి కేసుల నమోదు గతంతో పోలిస్తే 40 శాతం తగ్గినందుకు గాను జిల్లాకు సిల్వర్ మెడల్ అందించడం జరిగింది.2024లో టీబీ లక్షణములు ఉన్న 22770 మందికి గాను 20956 (92%) పరీక్షలు నిర్వహించడం జరిగింది. టీబీ వ్యాధి నిర్ధారించిన 1848 మంది కి చికిత్స అందించడం జరిగింది (హనుమకొండ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 1088, పరకాల ట్రీట్మెంట్ యూనిట్ పరిది. లో 237 ముల్కనూరు పరిదిలో 208)అలాగే 774 మందికి నిక్షయ్ పోషణ ద్వారా వారి చికిత్స కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరిగింది 2025 జనవరి నుండి ఇప్పటివరకు 363 కేసులు గుర్తించడం జరిగింది.డాక్టర్‌తో పాటు వారిసహాయకులు పూర్తిగా స్వచ్ఛందంగా సేవలు అందించాలని, క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా 24 మార్చ్ సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఉదయం 9 గంటలకు భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యాదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మరమ్మత్తు పూడికతీత పనుల కై కలెక్టర్ కి వినతి పత్రం

### పదో వార్డు మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్లతేదీ,24,మార్చి:**సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్ గారు రైతులతో కలిసి చిన్న బోనాల లో ఉన్నటువంటి పెద్ద చెరువు మరమ్మత్తు మరియు పూడికతీత పనుల గురించి , ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చిన్న బోనాల గ్రామం సిరిసిల్లలో విలీనం తర్వాత ఉపాధి హామీ పని లేకపోవడం వల్ల చెరువు మొత్తం పూటికి మట్టితో నిండిపోవడం జరిగింది. ఇందువల్ల చెరువులో నీటి సామర్థ్యం తగ్గిపోయి భూగర్భ జలాలు అడుగంటి, ప్రతి ఏటా మా గ్రామంలో కొన్ని వందల ఎకరాలు ఎండిపోవడం జరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ యొక్క చెరువును మూడు మీటర్ల లోతు పూడిక తీసి అట్టి సారవంతమైన మట్టిని వ్యవసాయ పొలంలో పోసుకోవడానికి రైతులకు అనుమతి ఇవ్వాల్సిందిగా గౌరవ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మన గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రానికి సరైన స్థలం లేనందున సిరిసిల్ల రెండో బైపాస్ ను వాడుకోవడం జరిగింది కానీ, రోడ్డు ప్రమాదాల దృశ్య గౌరవ కలెక్టర్ గారు, నిరాకరించడం జరిగింది. తదుపరి గౌరవ మాజీ కౌన్సిలర్ గారు ఐకెపి స్థలం కు మన గ్రామంలో ఉన్నటువంటి 164 సర్వే నెంబర్‌లో గల కెనాల్ వద్దఉన్న గవర్నమెంట్ భూమిని కేటాయించ వలసిందిగా పై అధికారులను కోరగా, కొద్ది రోజుల క్రితం సిరిసిల్ల తహసిల్దార్ గారు వచ్చి స్థలపరిశీలన చేసి,స్థలం కేటాయించడం జరిగింది. ఇట్టి స్థలాన్ని చదును చేసి వడ్ల కొనుగోలు కేంద్రానికి ఉపయోగకరంగా చేయవ లసిందిగా గౌరవ కలెక్టర్ గారికి వినతి పత్రంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువ రైతులు బైకని వేణుగోపాల్,మాడుదుల సురేష్,గోస్కుల మహేందర్,చల్ల రాజు, గోస్కుల పరుశురాములు, బానోతు నరేష్ బానోత్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

# తిరుమలగిరిలో మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి





**మన ప్రజా ప్రతినిధి తేదీ 24 3 2025:** సోమవారం తిరుమలగిరివ్యాపార వాణిజపరంగా దిన దిన అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రజల విద్యార్థుల రైతుల సౌకర్యార్థం మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు తిరుమలగిరి మున్సిపల్ తో పాటు మండల పరిధిలో 25వేల మంది పైచిలుకు జనాభా కలిగిన తిరుమలగిరి మండల కేంద్రంలో మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు మండల కేంద్రంలో ఒకటే మీసేవ ప్రభుత్వం ఏర్పాటు చేయడం మూలంగా నిర్వాహకులు మండల కేంద్రంలో ఉన్న గ్రామాలు జలాల్ పురం మామిడాల వెలిశాల గుండె పూరి బండ్లపల్లి గ్రామాలు 10 నుండి 15 కిలోమీటర్లు దూరం నుండి తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ఉన్న మీసేవ కేంద్రంలో రైతులకు విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం వివిధ వివిధ పథకాల కోసం దరఖాస్తు చేయడానికి వచ్చిన అభ్యర్థులకు రెండు నుండి మూడు రోజులు సమయం పడుతుందని సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు తెలిపారు. మీ సేవ కేంద్రానికి వివిధ పోటీ పరీక్షల కోసం ప్రభుత్వ పథకాలు రైతు భరోసా తో పాటు వివిధ సంక్షేమ పథకాల కోసం కుల ఆదాయం తో పాటు పలు సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారికి మీ సేవ నిర్వాహకులు సరైన సమయంలో అందించకపోవడంతో వారు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు తోపాటు వివిధ ఉద్యోగాల కోసం కళాశాలలో ప్రవేశాల కోసం యల్ ఆర్ యస్ కోసం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. అలాగే గతంలో తిరుమలగిరి మండల కేంద్రంలో మరో మీసేవ కోసం దరఖాస్తు చేసుకున్న ఇక్కడ ప్రస్తుతం మీసేవ నిర్వాహకులు కావాలనే కోర్టులో పిటిషన్ వేసి మరో మీ సేవ కేంద్రం రాకుండా అడ్డుకున్నారని అలాగే ఈ మీసేవ నిర్వాహకుల అక్రమాలకు కొంత మంది తాహసిల్దార్ కార్యాలయం లో పనిచేస్తున్న సిబ్బంది పరోక్షంగా సహకరిస్తు0దడతో వారు ఆడింది ఆట పాడింది పాటగా నడుస్తుందని తెలిపారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి తిరుమలగిరి మండల కేంద్రంలో మరో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# చేర్యాల పట్టణ కేంద్రంలో నిమ్మ నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ నాగేందర్





**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక చేర్యాల సిద్దిపేట జిల్లా:**వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని చేర్యాల మున్సిపల్ కమిషనర్ చుంచు నాగేందర్ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజారు లో మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి -రమాదేవి జ్ఞాపకార్థం ఆయన మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ నాగేందర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి-అనిత కుమారుడు నిమ్మ నిఖిల్ రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ నాగేందర్ మాట్లాడుతూ. వేసవిలో ప్రజ ల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నిఖిల్‌రెడ్డిని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు.ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం ప్రయాణికుల రద్దీ ఉంటుందని, వేసవికాలంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యువజన నాయకుడు నిమ్మ నిఖిల్ రెడ్డి తెలిపారు. ాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్ టి ఎఫ్ అమౌంట్ చెల్లించకుంటే డిగ్రీ పరీక్షలను బహిష్కరిస్తాం

### సుస్మా అధ్యక్షులు వెంకటేశ్వరరావు



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 24 మార్చ్:**శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ సోమవారం రోజున శాతవాహన యూనివర్సిటీలో ఉన్నటువంటి ప్రైవేట్ కళాశాలలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను సంబంధిత రిజిస్టర్, పరీక్షల నియంత్రణ అధికారికి వివరించారు. సుప్మా అధ్యక్షులు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ హామీలను నెరవేర్చకపోవడం వలన రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు రెండవ, నాల్గవ,ఆరవ సెమిస్టర్ పరీక్షల తేదీలను ప్రకటించకూడదని,అట్టి తేదీలను ప్రకటించి,పరీక్షలు నిర్వహించ డానికి ముందుకు వచ్చినట్టయితే అట్టి పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రం ఇచ్చారు. గత 20 నెలలుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వలన చాలామంది యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో మీవంతు పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో సుప్మా అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్ కోశాధికారి శేఖర్ రెడ్డి, రేషం శ్రీకాంత్, బత్తిని ఆంజనేయులు, పలు విద్యాసంస్థల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# తపస్ పల్లి రిజర్వాయర్ లో నీటిని నింపడంలో నిర్లక్ష్యం చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ౖతల పంటలకు నీళ్ల అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం...



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల,జనగామ:**తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను వెంటనే దేవాదుల నీటితో నింపి చేర్యాల, కొమురవెల్లి,మద్దూరు,దూల్మిట్ట,మండలాల రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చేర్యాల ప్రాంత రైతాంగం పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఇక్కడి రైతాంగానికి మద్దతుగా రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా తపస్ పల్లి రిజర్వాయర్ ను నిర్మించి ఇందులో నుండి కాలువల ద్వారా నాలుగు మండలాలలో నీ చెరువులు, కుంటలను నింపేందుకు ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఈ సంవత్సరం అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు రైతుల పట్ల ముందు చూపు లేకుండా నిర్లక్ష్యం వహించారని రాబోయే కరువు లు గుర్తుచేస్తూ సిపిఎం పార్టీ గత రెండు నెలల నుండి అధికారులకు వినతి పత్రాలు, పత్రికా ప్రకటనలు, ఎండి పోతున్న చేనులను సందర్శించడం లాంటి కార్యక్రమాలు చేసినప్పటికీ ఏమాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోని కారణంగా ఈరోజు చేర్యాల ప్రాంత రైతాంగం కోసం ధర్నా నిర్వహించడం జరిగినది రాబోయే పరిస్థితుల దృష్ట్యా వెంటనే తపస్ పల్లి రిజర్వాయర్ ను దేవాదుల నీళ్లతో నింపి ఈ ప్రాంత చెరువులను, కుంటలను నింపాలని లేని పక్షంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వ తీరును మార్చేందుకు రైతాంగంపై కనికరము లేని ఈ ప్రభుత్వంపై తిరుగుబాటు పోరాటాలు నిర్వహించాలని రైతులంతా ఏకమై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దతునిస్తూ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, అలేటి యాదగిరి,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్,కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలి

## -ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 24:** సత్తుపల్లి ఉద్యోగుల పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ను కోరారు. సత్తుపల్లిలో జె.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జె.వి.ఆర్ సి.హెచ్.పి లో విధుల నిర్వహిస్తున్న ఉద్యోగులు నివసించుటకు యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సత్తుపల్లిలో సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ ఇప్పటివరకు కూడా కాలనీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని సింగరేణిలో ఎక్కడ లేని విధంగా అత్యధిక ఉత్పత్తి మరియు రవాణా సత్తుపల్లి నుండి జరుగుతున్నప్పటికీ ఉద్యోగుల కాలనీలో ఇప్పటివరకు కమ్యూనిటీ హాల్ , స్విమ్మింగ్ పూల్ , పార్క్ , టెంపుల్ , వాకింగ్ ట్రాక్ , ఓపెన్ జిమ్ , సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా సత్తుపల్లిలో డిస్పెన్సరీని అన్ని సౌకర్యాలతో ఆధునికరించాలని సత్తుపల్లిలో సింగరేణి సంస్థ లో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 4,500 ఉద్యోగుల కుటుంబాలు ఆధారపడి ఉన్నారని వారి ఆరోగ్య విషయమై డిస్పెన్సరీలో సరిపడే విధంగా స్టాఫ్ ని నియమించాలని కోరారు. ప్రస్తుతం డిస్పెన్సరీ లో ఉన్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ లను ఇతర ఉద్యోగులను కొనసాగించాలని కోరారు. జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ సానుకూలంగా స్పందించి తమపై అధికారులతో చర్చించి సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , బ్రాంచ్ కమిటీ నాయకులు క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , కాసర్ల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రెటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామచందర్ , దావూద్ , నరేందర్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకటస్వామి , జనగామ శ్రీనివాస్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు తోఫా అందించిన నవాబ్ జానీ





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 24:** రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ నవాబ్ జాని అన్నారు, గ్రామం లో ఉన్న 30 మంది పేద ముస్లిం మహిళలకు, చీరలను,రంజాన్ తోఫా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందస్తుగా ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబీ, నసిరొద్దీన్, అస్లాం,తదితరులు పాల్గొన్నారు.

# హిత జాగృతి సేవలు అభినందనీయం....

### వివేకానంద టీచర్స్ అసోసియేషన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన హిత జాగృతి అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి



**మన ప్రజాప్రతినిధి దినపత్రిక చేర్యాల సిద్దిపేట జిల్లా:**వివేకానంద టీచర్స్ అసోసియేష 14వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ్ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో హిత జాగృతి సేవలను గుర్తించి, ఉత్తమ సేవలు అందించినందుకు వివేకానంద టీచర్స్ అసోసియేషన్ వారు హిత జాగృతి సేవలను గుర్తించడం అభినందనీయమని అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ చేతుల మీదుగా హిత జాగృతి అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డికి ప్రశంస పత్రం షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా హిత జాగృతి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఈ అవార్డు తోటి మరింత బాధ్యత పెరిగిందని అని అన్నారు. వివేకానంద టీచర్స్ అసోసియేషన్ వారికి ఎంపిక చేసి సేవలను గుర్తించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేస్తున్నారా..? అయితే ఈ ఆహారాలను తినండి..!



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు నిద్రించడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని కూడా తీసుకోవాలి. రోజూ వ్యాయామం కూడా చేయాలి. ఈ క్రమంలోనే డబ్బులు ఖర్చు పెట్టి ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం ఇష్టం లేని వారు తమకు ఉన్న స్థలంలో లేదా పార్కులు, రహదారులపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలకు ఎలాంటి ఖర్చు చేయాల్సిన పనిలేదు. ఎవరైనా సరే ఈ వ్యాయామాలను సులభంగా చేయవచ్చు. వీటి వల్ల శరీరం ఫిట్‌గా ఉండడమే కాదు, వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అయితే ఈ వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా సనైన ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడే శక్తి లభించి ఉత్సాహంగా మరింత ఎక్కువ వ్యాయామం చేస్తారు. వ్యాయామాలు చేసేవారు సరైన ఆహారం తినకపోతే శక్తి లభించదు. దీంతో వ్యాయామంపై ఆసక్తి తగ్గిపోతుంది. కనుక రన్నింగ్ లేదా వాకింగ్ వంటి వ్యాయామాలు చేసేవారు తమ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. పలు రకాల ఆహారాలను తింటే శక్తి లభించి ఆయా వ్యాయామాలను మరింత ఉత్సాహంగా చేస్తారు. అలాగే కండరాలకు పోషణ కూడా లభిస్తుంది. రన్నింగ్, వాకింగ్ చేసేవారు తినదగిన ఆహారాల్లో బాదంపప్పు మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. బాదంపప్పును రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి వాటిని పొట్టు తీసి తినాలి. ఈ పప్పును రాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మంచిది. వ్యాయామం చేశాక తింటే కోల్పోయిన శక్తి మళ్లీ వస్తుంది. అలాగే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. మరుసటి రోజు మరింత ఉత్సాహంగా వ్యాయామం చేస్తారు.బాదంపప్పుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు రాకుండా చూస్తాయి. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఎంత వాకింగ్ లేదా రన్నింగ్ చేసినా నొప్పులు అనేవి ఉండవు. బాదంపప్పులో ఉండే ప్రోటీన్లు కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బాదంలో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జంక్ ఫుడ్ తినకుండా చూస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇలా ఆయా వ్యాయామాలు చేసేవారు బాదంపప్పును తింటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే నారింజ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి కండరాలకు శక్తిని అందిస్తుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి రావు.చిలగడదుంపలు..వ్యాయామం చేసేవారు చిలగడదుంపలను కూడా తింటుండాలి. వీటిల్లో పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నొప్పులు తగ్గేందుకు సహాయం చేస్తాయి. కాబట్టి వ్యాయామం చేసేవారు ఈ దుంపలను కూడా కచ్చితంగా తింటుండాలి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తినాలి. రోజూ వ్యాయామం చేసేవారు తరచూ చేపలను తింటే ప్రోటీన్లను పొందవచ్చు. ఇవి కండరాల నిర్మాణానికి సహాయం చేస్తాయి. కండరాల నొప్పులను తగ్గిస్తాయి. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూస్తాయి. కనుక వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా ఈ ఆహారాలను తింటుండాలి. దీంతో నీరసం, అలసట రావు. నొప్పులు ఉండకుండా జాగ్రత్త పడవచ్చు.

# బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్ను సిపిఐ పార్టీ





### జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి
### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు ఘన సన్మానం

**సూర్యాపేట: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలో జెకె ఫంక్షన్ హాల్‌లో సోమవారం పట్టణ, మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్ష తన నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం నుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంతానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నెల్లికంటి సత్యంను ఎంపిక చేయడం హర్షణీయమని తెలిపారు.ఎమ్మెల్సీ ఉండడం వలన ఉమ్మడి జిల్లాకు న్యాయం జరుగుతుందని,ఈ పదవి సమస్యల పరిష్కా రానికి దోహదపడుతుందని అన్నారు. ప్రజాసంఘాలు బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. త్వరలో సెప్టెంబర్ లో సిపిఐ పార్టీ జాతీయ మహాసభలు ఆగస్టులో, రాష్ట్ర మహాసభలు జూన్‌లో జిల్లా మహాసభలు,ఏప్రిల్ శాఖ మహాసభలు,మే నెలలో మండల మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ గెలిపించుకో ల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉస్నేల సృజన,సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు,రాష్ట్ర నాయకులు కెవిఎల్, అనంతుల మల్లేశ్వరి, యల్లవుల రాములు, ధూళిపాల ధనంజయ నాయుడు, ఉస్తెల నారాయణరెడ్డి ఎల్లంల యాదగిరి,మండవ వెంకటేశ్వర్లు, కంబాల శీను,పోకల వెంకటేశ్వర్లు,బద్దం కృష్ణారెడ్డి,దేవరంమల్లేశ్వరి,బత్తినని హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు ,బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్,నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### శనివారం నాటికి తప్పనిసరిగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు నమోదు చేయాలి
### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా:**రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏర్పాట్ల పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, తూనికలు కొలతలు, తదితర శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో దొడ్డు రకం దాన్యం తో పాటు ప్రత్యేకంగా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, సన్న రకం ధాన్యానికి బోనస్ ను అందించినట్లు పేర్కొన్నారు. ఈ రబీ సీజన్లో కూడా అదే విధంగా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నమోదు కాని పంటల వివరాలను శనివారం నాటికి అన్ని మండలాలలో తప్పని సరిగా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మూడో వారంలో ధాన్యం వస్తుందనుకొని పంటల వివరాల నమోదును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. హార్వెస్టర్ యజమానులతో ఆర్డీవోలు రవాణా శాఖ అధికారులు, తహసీల్దారులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో మూడు రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించాలన్నారు. ఫిర్యాదులు వస్తున్న చోట్ల తూనికలు కొలతల శాఖ అధికారులు తూకాలను తనిఖీ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ముందస్తుగానే తూకాలను తనిఖీ చేయించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తూనికలు కొలతల శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను ముందు గానే పరిష్కరించు కోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అందు బాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ట్యాబ్, సాఫ్ట్వేర్ లను మూడు నాలుగు రోజుల్లో గా సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడైనా రావచ్చు అని, అందుకు ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలన్నారు. గతంలో మాదిరిగా సన్న దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు ఒకే ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ కోసం షెడ్ నెట్టును ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ కోసం విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందు బాటులో ఉంచాలన్నారు. సాయంత్రం ధాన్యం కొనుగోలు సమయంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. సన్నరకం దాన్యం బస్తాలపై తప్పని సరిగా స్టెన్సిల్స్ వేయాలని, స్టెన్సిల్స్ వేయకుంటే సెంటర్ ఇన్చార్జిలపై చర్యలు ఉంటాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ఫిర్యాదుల కోసం హెల్ప్ డెస్క్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లతో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య,ఎల్‌డిఎం శ్రీనివాస్,మార్కెటింగ్,తూనికలు కొలతలు, రవాణా శాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**మన ప్రజా ప్రతినిది తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి.శ్రీజ,పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన వేల్పుల వెంకట రామారావు తాను ఓం శ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సంస్థ నందు ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నానని, డిసెంబర్, జనవరి సంబంధించిన జీతం రాలేదని, తన జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన కే.లక్ష్మణ్ తన బాబు సెంచరీస్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నా రని, స్కూల్ యాజమాన్యం తన బాబుని చిన్నచూపు చూస్తుందని, ఫీజు కట్టలేదని వేధిస్తుందని, సెంచరీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలానికి చెందిన రిపోర్టర్లు బైరం ప్రసాదరావు, హనుమంతరావు, శివ రాజు సతీష్ సింగారెడ్డి పాలెం రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 159 లో పది మంది విలేకరులకు ప్లాట్లు పంపిణీ చేశారని, జాతీయ రహదారిలో 7 ప్లాట్లు పోగా, 3 మిగిలాయని, వాటిలో తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారని, వీటిని పరిశీలించి భూమి తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ నేలకొండపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ.పద్మశ్రీ,డిఆర్డీవో సన్యాస య్య,కలెక్టరేట్ ఏవో అరుణ,జిల్లా అధికారులు, పాల్గొన్నారు..

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**కొమ్ము విజయకుమార్**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు. గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన ముగ్గురిని కొండపాకలో శాలువాతో సన్మానించారు. పబ్బోజ్ వీరబ్రహ్మం జప్తి నాచారం, దుంపల పల్లి శ్రావణ్ కొండపాక, సరోజ శ్రీను మర్పడగా, అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో నియమానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ, మైనంపల్లి హనుమంతరావు, అలాగే కొమ్ము విజయకుమార్ కు మాపై నమ్మకంతో ఈ పదవులు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏర్పుల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ నరసింగరావు, నాగరాజ్, కుంచం రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్లినిక్ రూమ్ లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



**మన ప్రజా ప్రతినిది తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:** ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని హెల్త్ క్లినిక్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన క్లినిక్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ రూమ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ హెల్త్ క్లినిక్ రూమ్ ను కాంతివంతంగా, అనువుగా ఉండే విధంగా చూడాలని అన్నారు. క్లినిక్ రూమ్ నందు ఒక మహిళా డాక్టర్ విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్లినిక్ రూమ్ లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్లినిక్ రూమ్ లో అవసరమైన సెల్ఫ్ లు, కుర్చీలు, ఇతర సామాగ్రి కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# పోయిన లాప్ టాప్ను అప్పగించిన పోలీసులు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా:**ఎస్సార్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న ఎస్ ఏ లాభా కాజీపేట రైల్వే స్టేషన్లో ఆటో ఎక్కి కేయు క్రాస్ రోడ్ వద్ద దిగి ఆటోలో బ్యాగు లాప్ టాప్ మర్చి పోయాడు వెంటనే కేయుసి పిఎస్‌కు వచ్చి జరిగిన విషయం చెప్పగా హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రంగంలోకి దిగి అట్టి ఆటోను ట్రేస్ చేసి ఆటో డ్రైవర్ని సంప్రదించగా ఆటో డ్రైవర్ వాటిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కి వచ్చాడు బ్యాగును లాప్ టాప్ ను అప్పగించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ మాలోతు కృష్ణ ని కేయూసీ ఇన్స్పెక్టర్ రవి కుమార్ శాలువా కప్పి అభినందించారు. హెచ్ సి సుధాకర్ ని ప్రత్యేకంగా అభినందించి రివార్డు అందజేశారు.

# ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ని అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు కొత్తగూడెం జిల్లా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగ జరిగేలా కృషిచేసిన సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా ఐపిఎస్‌చేతుల మీదుగా డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కి సోమవారం రోజు సిఆర్పిఎఫ్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపి డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సోమవారం రోజు హైదరాబాదులోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వీటిని స్వీకరించారు.నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్థవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించింది.జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# పిర్యాదు దారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ . కె నరసింహ ఐపిఎస్




**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**ప్రజావాణి కార్యక్రమం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని,ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.